**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18 .10.2017.**

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

***ది.18.10.17న నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు***

దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణా దినోత్సవం సందర్భంగా, వారి త్యాగాలను మననం చేసుకుంటూ విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోంది.

**సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు :**

ఈ నేపథ్యంలో ది.18.1.17న బందర్‌రోడ్డు సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పేలుడు పదార్ధాల గుర్తింపు మరియు నిర్వీర్యం పరికరాల పనితీరు, ఆయుధాల రకాలు, వాటి పనితీరు గురించి, డాగ్‌షో ద్వారా నేరస్తుల జాడలు మరియు ప్రేలుడు పదార్ధాలను పోలీస్‌డాగ్‌లు ఏ విధంగా గుర్తిస్తాయో విద్యార్ధులకు వివరించి అవగాహన కలిగించడం జరిగింది. అలాగే రోడ్డు ప్రమదాలకు గల కారణాలు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, రోడ్డుపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి టి.వి. దృశ్య ప్రదర్శన ద్వారా విద్యార్ధులు అవగాహన కలిగించడం జరిగింది. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారు, సిటీ సెక్యూరిటీ వింగ్ డిసిపి శ్రీ అమర్‌నాధ్, ఏసిపి శ్రీ శ్రీనివాసరావు, హెడ్‌క్వార్టర్స్ ఏసిపి శ్రీ కోటేశ్వరరావు మరియు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న 11 పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన **మొత్తం సుమారు 1130** మంది విద్యార్ధులు పాల్గొన్నారు.

**క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు :**

విజయవాడ నగర పరిధిలోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మాకినేని బసవపున్నయ్య క్రీడా మైదానం నందు కబడ్డీ, క్రికెట్ మరియు వాలీబాల్ క్రీడలను నిర్వహించడం జరిగింది. అలాగే నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో వాంబే కాలనీ మైదానం నందు క్రికెట్ మరియు వాలీబాల్ క్రీడలను నిర్వహించడం జరిగింది. క్రీడల్లో యువత మరియు విద్యార్ధులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. కార్యక్రమనికి లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు హాజరై క్రీడలను దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.

**పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు :**

ది.18.1.17న బందర్‌రోడ్డు సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్‌లో సి.టి.సి నందు పోలీస్ సిబ్బందికి **ఇన్ విసుబుల్ పోలీసు – విసుబుల్ పోలీసింగ్ – ఔచిత్యం, ప్రాధాన్యత మరియు అమలుపరచుటకు అనుసరించవసడిన విధానాలు మరియు కార్యాచరణ** అను టాపిక్ పైన వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీనందు పోలీస్ సిబ్బంది:31 మంది మరియు ఎస్.ఐస్:16, **మొత్తం 47** మంది ఈ వ్యాసరచన పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**పోలీస్ అనుభంద చిత్రాల ప్రదర్శన :**

వారోత్సవాల్లో భాగంగా ది.18.10.17న జయరామ్ సినిమా థియేటర్ నందు ఉదయం 8 గంటలకు సింగం–3 చిత్రం ఉచితంగా ప్రదర్శంచగా యువత మరియు విద్యార్ధులు వీక్షించారు.

-- xx --